# అర్థంకాని మనుషులు

మాఘమ్

రెడ్డి మొన్న వచ్చాడు. నిన్నా వచ్చాడు. అతనిపట్ల ఎంత నిర్దయగా ఉండాలనుకున్నా అలా తిప్పుకోవటం నాకే ఎబ్బెట్టుగా అనిపించింది. రెడ్డిని దులపరించుకు పోవటానికి తగినంత కారణం కనిపించదు.

'కొందరి ప్రవర్తన మనం ఎంతమాత్రం భరించలేనంత దారుణంగా ఉంటుంది బ్రదర్. వాళ్ళమీద చెప్పలేనంత అసహ్యం కలుగుతుంది. చివరికి మనకి మంచి చెయ్యాటానికి ప్రయత్నించినా మెచ్చుకోలేని స్థితికి వస్తాం. అది మనతప్పుకాదు. ఆ స్థితికి వాళ్ళే తీసుకువస్తారు. అలాటి మనుషుల్ని దులపరించుకు పోవటం తప్పుకాదేమో" అంటాడు రంగారావు.

రెడ్డి మళ్ళా వచ్చాడు.

"కూర్చోరెడ్డి" అన్నాను. అదివరకు వచ్చినప్పుడు గేటు దగ్గరే సాగనంపాను. నాలో కలిగిన మార్పు నాకే ఆశ్చర్య మనిపించింది. తన్ని తగిలెయ్యటానికిఅతనుమాత్రం ఏంతప్పు చేశాడని, అప్పుఅడిగాడా,రికమెండేషన్ చెయ్యమన్నాడా—"ఉదయం కూడా వచ్చాను. మీరు లేరు"అన్నాడు సిగ్గుపడుతూ.

నిజంగా జాలివేసింది.

అకారణంగా కోపం పెట్టుకోటానికి సగోత్రీకుడూ కాదు.


"ఏమిటోయ్ సంగతులూ. బాగా చిక్కినట్లున్నావే" వీలయినంత ఫార్మాలిటీప్రదర్శించటానికి ప్రయత్నించాను.

"అబ్బే లేదండీ. తిని తిరగటమేగా చేసేపని. మునపటికంటె బలిశాననే అనుకుంటున్నాను."

"అదేమిటోయ్, లక్షణంగాఉద్యోగం చేసుకోక. చదువు లేదనా, సంస్కారం లేదనా"

"కాని తెచ్చుకొని నన్నెవరు భరిస్తారండీ. మామ గారికే లేదు నామీద జాలి. ఇంటిచుట్టూ తిరిగినా కన్నెత్తి చూడరు ! ఈ మాట నాకు కూడా అన్వయించదు కదా ! "మీ లాంటి వారిని కలిస్తే ఉండే తృప్తి నాకు మరో విధంగా రాదండి."

"నా దే ముందోయ్, మీతో కలిసి తిరగ



టానికే కదా మళ్ళీ వచ్చింది" అన్నాను మనస్ఫూర్తిగా.

"మరి వస్తానండీ, మీ టైమ్ వృధా చెయ్యటమే నేను కబుర్లుచెపుతూ కూచుంటే."

"నో, నో కాఫీ తీసుకు వెళ్దువుగాని" రెడ్డి మొహమాటపడ్డాడు. మునిలిని పిలిచి హోటల్నించి కాఫీ తెమ్మన్నాను.

రెడ్డిని నేను ఏమోయ్ అనటం అతను అండీ అనటం కొంచెం బాధగానే ఉంది. నాలో ఒక బలహీనత ఉంది. ఎత కూడదనుకున్నా సమాన కులస్తుడు కాకపోతే మనస్ఫూర్తిగా గౌరవించలేనని పిస్తుంది.

"రెడ్డీ, నన్ను అండీ అనటం బాగా లేదోయ్, మరీపరిచయంలేని వాళ్ళలాగా!"

"అదేమిటండీ, ఒకరి యందుండే గౌరవ భావం మనల్ని అండీ అనిపిస్తుంది. ఒకరి మీద ఉండే ప్రేమ ఏరా - అనిపిస్తుంది. రంగారావు నన్ను ఏరా అంటారు. అతని ఆత్మీయత అలాటిది."

షాక్ తిన్నాను.

కనబడితే విష్ చెయ్యడు. వాడేం మనిషిరా అంటాడు రంగారావు. అలాటి వాడు ఏరా అంటే ఆత్మీయత అని చెప్పుకుంటున్నాడురెడ్డి. మునిలి కాఫీ తీసుకురాగానే కాఫీ తాగి వెళ్ళిపోయాడు రెడ్డి అతనంత చనువుగా మాట్లాడినా ఏం చేస్తున్నావని అడగలేకపోయాను. నా సంగతి అడగకుండానే తెలుస్తుంది గనక ఆ ప్రస్తావన రాకుండానే పోయింది. మునిలి నడిగాను రెడ్డి ఏం చేస్తుంటాడని.

ఆరి మావ గారికి పరువు పోద్దంటండీ, యిల్లరికపు టల్లుడు ఉద్యోగం చేస్తే" అన్నాడు మునిలి.

## 2

న్యాయంగా మాది మరచి పోవాల్సిన స్నేహం కాదు. నేనూ రంగారావు రెడ్డి, ఏరా అని పిలుచుకునే వాళ్లం. ముగ్గురం ఎస్సెల్సి వరకేసహాధ్యాయులం తరవాత నేను మామావ గారి అధీనంలోకి వెళ్లిపోయి డొనేషన్‌తో డాక్టరు కాగలిగాను. రెడ్డి మాత్రం పిత్రార్జితం కరిగేవరకు తెలుగు సాహిత్యాన్ని మధించి ఎం. ఏ. డిగ్రీ తో ఆగిపోయాడు. రంగారావు లా చదివినా ప్రాక్టీసు లేకుండానే ఉండిపోయాడు. నేను ప్రాక్టీసు పెట్టటానికి మళ్ళీ యీ ఊరు రాబట్టి కలిశాంగాని లేకుంటే తలో దారి అయే వాళ్ళమే-

'ఆ రెడ్డిగాడు యిక్కడే ఉన్నాడ్రోయ్' అన్నాడు రంగారావు మొదటిసారి క్లబ్‌లో కలిసి నప్పుడు. నాకయితే రెడ్డి అనగానే తొందరగా గుర్తు రాలేదు. మా కిద్దరికీ పరిచయమున్న రెడ్డి మిత్రులు యీ ఎనిమిదేళ్ళలోనూ చాలామంది ఉన్నారు. వాడే గుర్తు చేసేసరికి నాకు నవ్వు వచ్చింది.

"హిరణ్యాకశపుడు చేసినంతగా హరినామ సంకీర్తనం మరెవరూ చెయ్యలేదనుకుంటా" అన్నాను.

"పోరా, వాడితో నాకు శత్రుత్వ మేమిటి. సొసైటీ ఫార్మాలిటీస్ కూడా అబ్జర్వ్ చెయ్యలేని బ్రూట్ చదవగానే సరా" అన్నాడు.

"ఏం చదివా డేమిటి? !

ఏదో తెలుగు ఎమ్మే పాసయ్యాడు ప్రొఫెసరు కాళ్లు పట్టుకుని !

"మరి ఉద్యోగం."

"ఈ తెలుగు కవిగాళ్ళకి ఉద్యోగం ఎవ డిస్తాడ్రా !

"అదేమిటి, వాళ్ళ ప్రొఫెసరుకి కాళ్ళున్నా యన్నావుగా !

రంగారావు పార్ట్నర్ వచ్చి రమ్మీకి పిలవడంతో సంభాషణ ఆగిపోయింది. రంగారావుకి మొదట్నించీ రెడ్డిమీద కోపమే. కారణం వాళ్ళ అమ్మమ్మ రెడ్డి తెలివి తేటల్ని గుర్తు చేసి రోజూ నాలుగక్షింతలు వెయ్యకుండా ఊరుకోక పోవడమే. రంగారావు స్కూలు జీతం డబ్బు ఖర్చు చెయ్యటం. రెండు జీతాలూ కలిపి ప్రతి నెలా రెడ్డికట్టడం నాకు బాగా గుర్తు.

రెడ్డి మీదకోపం యిప్పటి వరకు ఎందుకున్నదో మాత్రం నా కర్థం కాలేదు.

## 3

రెడ్డి కలిశాడని రంగారావుకి చెప్పటానికి చాలా తొందర పడ్డాను. కాని తీరిక దొరక్క క్లబ్బుకి వెళ్ళటం పడలేదు. నాలుగు రోజుల తరువాత రంగారావే యింటికి వస్తే చెప్పాను రెడ్డి కలిశాడని.

'ఏం ఎలక్షను కోసం ప్లాను వేస్తున్నా డేమిటి ?

ఇదొక ఆశ్చర్యకరమైన విషయం. ఆ ప్రస్తావన అసలు రానే లేదాయె.

'ఎలక్షనేమిట్రా !

సీదోఅడివిమేశాం, నాలుగురోజుల్లో అదే బయటపడుతుంది ఎవరెవరు పోటీ చేసేది.

రొమ్ము విరుచుకు చెబుతున్నాట్ట నా తో పోటీ చేస్తానని. కృతఘ్నుడు. చిన్ననాటి స్నేహితుల మనికూడా మరిచిపోయాడు!

'ఈకాన్ఫిడెన్షయిల్ న్యూస్" నీకెలా చేరింది.

'ఎవరు చెబితేనేం. విషయం అది!

'సరే' మళ్ళారేపు వస్తానన్నాడు, నేనే కదిలిస్తాను!"

"నువ్వడగాలా యేమిటి, నాలుగురోజులు నీ చుట్టూ తిరిగి వాడే అడుగుతాడు. సరేకాని యిదేం మర్యాదరా నాయనా, యింటికివస్తే కాఫీ కూడా పొయ్యవు!"

"మీ మరదలు రాలేదు కదరా, రాగానే నీ యిష్టం. అడిగి చేయించు కోవచ్చు!

"అప్పుడు కూడా అడగందే యివ్వనంటావ్, ఎప్పుడొస్తారు."

"ఏమో. పుట్టింట్లో వుంటే మనం గుర్తుంటామా. నెల పైన పట్టవచ్చు! "రంగారావు లేచాడు వెళ్తానంటూ. కారు వరకూ వెళ్ళాను పంపించుదామని. కారు స్టార్టు చేసి వెళ్తూ ఓ కేక వేశాడు.

"ఒరేయ్, నా సంగతి కుర్తుంచుకోరోయ్, బాల్యస్నేహితుణ్ణి" అంటూ.

నాలుగురోజులు రెడ్డి కనబడలేదు. ఎలక్షన్ విషయం సస్పెన్స్‌లోనే వుండిపోయింది. మునిలిని పంపించాను రెడ్డి కోసం. లేడని సమాధానం వచ్చింది.

దీనితో రంగారావు చెప్పింది నిజమే నని పించింది. కాని అత నన్నట్లు రెడ్డిమీద కోపం రాలేదు. ఇతనికి ఎలక్షను పిచ్చేమిటని, బాధ కలిగింది.

రంగారావుని కలిస్తే కథ తెలుస్తుందని క్లబ్‌కి వెళ్ళాను. నాలుగు రోజుల్నించి క్లబ్‌కి రావటం లేదని తెలిసింది. తిరిగి వచ్చేస్తుంటే రంగారావు రమ్మీ పార్ట్నర్ కలిశాడు.

"రంగారావు కోసం వచ్చారా" అతనే అడిగాడు.

"అవునండి. నాలుగు రోజుల్నించి కలవ లేదు. ఇంటికి వెళ్ళినా తెలియలేదు."


"ఎలక్షన్ గొడవొకటిఉంది కదండి. డబ్బు కోసం తిరుగుతున్నట్టున్నాడు. మొన్న కని పించి నన్నడిగాడు. కొద్దిగా సర్దగలిగానను కోండి" అన్నా డతను.

"థాంక్స్, వస్తానండీ" అంటూ క్లబ్‌నుంచి బయట పడ్డాను.

బయట పోస్టర్లు అంటిస్తున్నారు. రంగారావుకి పోటీగా నిలబడింది. రాజశేఖరరెడ్డి.

---

జలుబూ లేదు చట్టు బండలూ లేదు
నా ముక్కేం అంత యస్సో అంటే
వినిపించుకోవు నీకేం చెవుడా?



మనరెడ్డి కాదన్నమాట. అయితే అతను కనబడ కుండా పోవటానికి కారణమేమిటి?

## 4

ఇంటికిచేరగానే విజయదగ్గర్నించి ఉత్తరం వచ్చింది అక్కడ వుండలేకపోతున్నాననీ ఒక వారంలోగా వచ్చేస్తాననీ. విజయవస్తుందనే సరికి కాస్తరిలీఫ్ దొరికినట్లనిపించింది.

ఆ సాయంత్రమే రంగారావు వచ్చాడు.

"ఒరే చాలా అర్జంటు పనిమీద వచ్చాను. నువ్వే గట్టెక్కించాలి!"

'ఏమిట్రా సంగతి?'

(70 వ పేజీ తరువాయి)

కిలా పవిత్రంగావుండే దాన్నేకాదు - నిన్నే చిన్నపిల్లాడిలా అలరించవల్సిన అవసరమూ ఉండేదికాదు. పెద్దపిల్లాడివయ్యే - నేనెలా విన్నెత్తుకొని బుజ్జగించగలను, చెప్పు?"

ఆమె బుగ్గమూతిచూసేసరికి అంతబాధ లోను నవ్వువచ్చింది.

"అమ్మయ్యా! ఇప్పటికి గాలివాన వెలిసింది. ఇక అసలు విషయం చెప్తాను. కోప గించుకోకు, ఆయన క్యాంపుకి వెళ్ళలేదు..."

ఉలిక్కిపడ్డాను. 'అయితే!"

"తన స్నేహితుడికో చక్కని చుక్కను చూపారులే!" ఆమెను తీసుకొని రావటానికి...

"...ఇదంతా మీరిద్దరూ ఆడిన నాటక మన్న మాట!" ఏదో సిగ్గు నన్ను చుట్టేసింది.

"ఆమె మా పిన్నిగారమ్మాయి. ఆమె ముందు నేను దివిటీనని శ్రీవారి ఉవాచ! మరి నీలాంటి పసివాడితో నా చెల్లెలు ఎలా వేగుతుందో నాకర్థం కావటం లేదు..."

"...ముందుముందు అదే అర్థమవుతుందిలే ...నీ మరిదిగారికి కాబోయే అర్ధాంగి—నా మరదలు—వెరశి నీ చెల్లెలు అయిన చి॥ సౌ॥ జానకీరాణి క్రింద నిరీక్షిస్తోంది. కొంచెం పోయి తలుపుతీయి భామామణీ!..." నిచ్చెన మీదుగా డాబాపైకి వచ్చిన రఘు మాటలు వినేసరికి నాలో ఆనందం. సిగ్గు, సంభ్రమం అన్నీ సమపాళ్ళల్లో మిళితమై పొంగి పొరలి నన్ను ముంచెత్తాయి.

వదిన నా బుగ్గమీద చిన్న దెబ్బవేసి, "ఇక మా చెల్లెలు చూపులకూపులకి సిద్ధంగా వుండ వయ్యా నా ముద్దుల మరిదీ!" అని ఒక పూపులో క్రిందకు పరిగెత్తింది.

'ఓ అయిదువేలు కావాలి. నోటు రాయమన్నా రాస్తాను. ఈ సారికి నన్ను నెగ్గించి పుణ్యం కట్టుకో" అన్నాడు చేతులు పట్టుకుని.

వాడి స్థితిచూస్తే జాలేసింది. "నేను యింటి దగ్గర్నించి డబ్బు తేలేదు విజయ వస్తుంది కదా. యివ్వొచ్చుననే ధైర్యంవున్నా ఏకారణానైనా రాకపోతే రంగారావుని నడిసముద్రంలో దింపినట్లవుతుంది. ఆ సంగతే చెప్పాను.

"బాబ్బాబూ" నువ్వే జూడాలా! ఈ గొడవల్తో తిరగలేకుండా ఉన్నాను. ఇంకా కొంత జతపరచుకోవాలి. వారం లోగా వస్తుం దంటున్నావుగా!

"ఒకవేళ రాకపోతే, కిడెంచి మేలెంచ మన్నాడు!"

"అలా అనకురా నాయనా - నీదే భారం. వస్తా మరి పనుంది!"

తుఫానులావచ్చి వెళ్ళిపోయిన రంగారావుని అసలు విషయం అడగటం మరచాను. రెడ్డి ఏమైనట్లు? ఈ రాజశేఖర్ ఎవరు?

మునిలి కారియర్ తీసుకు వచ్చాడు. ఇలాటి సంగతులు మునిలికి తెలియకపోవు.అస లడిగినా అడక్కపోయినా వాళ్ళే చెప్పేస్తారు.కాని కొత్త కావటం వలన చొరవ తీసుకోడేమోనని నేనే అడిగాను.

'మునిలీ, రాజశేఖరరెడ్డి తెలుసా?'

అదేంటి బాబూ, మీకు తెలవదా. మనింటికి వచ్చే రెడ్డిగారు ఆది అల్లుడే!

దీనితో కథ కొంచెం తెలిసింది. రెడ్డి సంగతి కూడా తెలిసే వుంటుందని అడిగాను.

"మనరెడ్డిగారుశానామంచోరుబాబూ ముందు యీర్నే నిలబెడదారను కున్నారంట ఆరిమావ గారు. ఈరికి గొడవలేం పట్టవు బాబూ వూళ్ళట్టుకు తిరగటంతప్ప. అస లాయనకి అదే కోపంగందా, యింటిపట్టు నుండడని!"

రెడ్డిని నిలబెడితే రంగారావుని తేలిగ్గా పడ గొట్టవచ్చునని రాజశేఖరరెడ్డిగారిప్లానుకావచ్చు. రంగారావుతో పోటీ చెయ్యటంగాని, అసలు ఎలక్షనులో దిగటంగాని రెడ్డికియిష్టమైవుండదు. ఇతను ఎదురు తిరిగేసరికి ఆయనే నామినేషన్ దాఖలా చేసి వుంటాడు. ఇహ మావగా రింట్లో వుండటానికి ఆస్కారమేదీ- ఇది నా ఊహగానం మాత్రమే. అసలు విషయం రెడ్డి వస్తేగాని తెలియదు.

## 5

విజయ దగ్గర్నించి టెలిగ్రామ్ వచ్చింది, ఆరోజే బయలు దేరుతున్నానని. నాకు నవ్వొచ్చింది. వారం రోజులాగ వస్తానన్న ఉత్తరం వచ్చి యిరవైనాలుగు గంటలు కాలేదు. నెల రోజులు కాదు ఆరు నెలలుండమన్నా పుట్టింటి దగ్గర వుండగలనన్న విజయ యిరవై రోజులు కూడా వుండలేక పోయింది. పాపం! మామగారేం బాధపడతారో ననిపించింది. కాని నాకుమటుకు సంతోషంగానే ఉంది. విజయవస్తున్నదని కొంత, రంగారావుకి సమయానికి డబ్బివ్వగలుగుతున్నానని కొంత.

రంగారావు వస్తే స్టేషనుకి వెళ్ళానని చెప్పమని ముసలితో చెప్పి విజయను రిసీవ్ చేసుకోటానికి స్టేషనుకి వెళ్ళాను.

బండి లేటు లేకుండానే వచ్చింది. కాని అరగంట వెతికినా విజయ కనబడలేదు. టెలిగ్రామ్ యివ్వకుండా వుంటే ఏ బాధాలేదు. వస్తున్నట్లు టెలిగ్రామ్ యిచ్చి రాకపోతే ఏం జరిగిందీ తెలియదుకదా ఏదోకోపంలో పెట్టి సర్దుకుని వుంటుంది. మావగారు బతిమాలగానే ఆగిపోయివుంటుంది అని మనస్సు నెంత సరిపెట్టుకుందామన్నా తంగారు తగ్గలేదు.

చేసేదేమీ లేక తిరిగి రాబోతుంటే "డాక్టర్జీ" అని కేక వినిపించింది.

రెడ్డి!

క్షణంసేపు మనస్సు అవ్యక్తంగా వుండిపోయింది.

బండి కదుల్తోంది. ఈ అయిదు వేలు రంగారావు కివ్వండి నే నిచ్చినట్లు మాత్రం చెప్పవద్దు

'రంగారావుకి డబ్బు కావాలని ఎవరు చెప్పారు' ఏం అడగాలో తెలియక అనేశాను.

'రంగారావుకి ఎక్కడా అప్పు పుట్ట కుండా చేస్తానని మా మావగారు ప్రతిజ్ఞ చేశారండి. వస్తాను. ఎలక్షను కాగానే మళ్ళీ కనిపిస్తాను.

అయిదువేలూ నా చేతికిచ్చి బండి ఎక్కాడు రెడ్డి!

★


# అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ

(రిజిష్టర్డు)

## హెడ్డాఫీసు: మార్టేరు, ప. గో. జిల్లా.

## సశాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

బ్రాంచి ఆఫీసులు:

1. తిరుపతి (తిలక్‌రోడ్), 2. గుంటూరు (బ్రాడీపేట 2 వ లైను), 3. విజయవాడ (ఏలూర్‌రోడ్డు - నెం. 4 పోలీస్ స్టేషన్ ప్రక్కన), 4. అనకాపల్లి (గుండాలవీధి), 5. విశాఖపట్నం (ఎ. వి. ఎన్. కాలేజీరోడ్), 6. భీమవరం (సెంట్రల్ బ్యాంకు ఎదురుగా), 7. అమలాపురం (మెయిన్‌రోడ్), 8. అంబాజీపేట (మెయిన్‌రోడ్), 9. కాకినాడ (సూర్యనారాయణపురం) 10. ఆచంట, 11. పెనుగొండ.